ఈనాడు
హైదరాబాద్
మంగళవారం 17 ఏప్రిల్ 2012 20 పేజీలు


# డ్రిప్‌టెక్ పరికరంతో బిందుసేద్యం

## మంచి ఫలితాలు వస్తున్నాయని సంస్థ ప్రతినిధుల వెల్లడి



బిందుసేద్యం పరికరాన్ని ప్రదర్శిస్తున్న డ్రిప్‌టెక్ ప్రతినిధులు

**సోమాజిగూడ:** భూగర్భ జలాలు తరిగిపోతుండటం, పంట దిగుబడులు పడిపోతున్న నేపథ్యంలో బిందు సేద్యం ఎంతో అవసరమని డ్రిప్‌టెక్ వ్యవస్థాపకుడు, సీఈఓ పీటర్ ఫ్రైక్‌మన్, అగ్‌శ్రీ ఛైర్మన్, వ్యవస్థాపకుడు డాక్టర్ భిక్షం గుజ్జ పేర్కొన్నారు. రానురానూ భూగర్భ జలాలు అడుగంటుతుండటంతో వ్యవసాయం ఇబ్బందిగా మారుతోందని సోమవారం సోమాజిగూడలోని హోటల్ కత్రియలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న జనాభా అవసరాలకు తగ్గినట్లు ఆహార ధాన్యాల్ని ఉత్పత్తి చేయాల్సి ఉన్నందున నీటిని పొదుపుగా వాడాల్సి ఉందన్నారు. రైతు తన సొంత డబ్బుతో బోరుబావులు వేసి నీటిని తీస్తున్నపుడు వృథాను అరికట్టాలని, అందుకోసం డ్రిప్ ఇరిగేషన్ విధానం ఆవశ్యకమన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అగ్‌శ్రీ సంస్థ అమెరికాకు చెందిన డ్రిప్‌టెక్ కంపెనీ తయారు చేసిన బిందుసేద్య విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశపెడుతున్నట్లు డాక్టర్ భిక్షం గుజ్జ వివరించారు. డ్రిప్‌టెక్ పరికరాన్ని బిగించడం, తొలగించడం, ఖాళీ రోజుల్లో ఇంట్లో దాయడం సులువన్నారు. పత్తి, చెరకు, పసుపు, అల్లం, మిరప, కూరగాయలు, పూలు తదితర పంటల కోసం బాగుంటుందన్నారు. డ్రిప్‌టెక్ పైపుల ద్వారా సాగుచేస్తున్న పలువురు రైతుల అభిప్రాయాల్నీ వారు వివరించారు.